


# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం, 2 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## పేదవారి బతుకులకు ఆసరా..

# ఎన్టీఆర్ భరోసా

- దేశంలో అత్యధిక పింఛన్లు ఇచ్చేది కూటమి ప్రభుత్వం ఒక్కటే
- పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సుభాష్



**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో** : నిరుపేదల బతుకుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు భరోసాగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన అధికారులతో కలిసి పాల్గొన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని వెల్ల, జల్లి పేట, కమ్మవారి సావరం,ముచ్చుమిల్లి గ్రామల్లోనూ, కాజులూరు మండలంలోని జగన్నాథగిరి తదితర గ్రామాల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడతూ రాష్ట్రంలో 62 లక్షల 95 వేల మందికి రూ. 32,520 కోట్లు వెచ్చించి ఎన్టీఆర్ భరోసా పథకం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చుచేస్తుందన్నారు. పూర్తిగామంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ. 15వేలు పింఛను అందిస్తున్నామన్నారు. అలాగే పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్‌లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో

- తరువాయి 2లో..

## ఆలమూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

# ఏసీబీ దాడులు

### లంచం తీసుకుంటూ పట్టుబడిన సబ్ రిజిస్టర్





**ఉమ్మడిగోదావరిజిల్లాల సూర్య బ్యూరో:** డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు సబ్ రిజిస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కోన విమల సరోజనీ కుమారి గిఫ్ట్ డిడ్ రిజిస్ట్రేషన్ కోసం రైతు నుంచి డబ్బులు తీసుకుంటుండడగా వలపన్ని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. సోమవారం సాయంత్రం సబ్‌రిజిస్టర్ తనకారు డ్రైవర్ దాసరి దురా ప్రసాద్ ద్వారా రూ. 28వేలు లంచం తీసుకుంటుండగా రాజమహేంద్ర వరం ఏసీబీ అధికారులు సినీ ఫక్కీలో దాడి చేసి అవినీతి అధికారిని ఆట కట్టించారు. రాత్రివరకు ఈదాడులు కొనసాగాయి.. ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామానికి చెందిన గట్టి సుబ్రహ్మణ్యంకు చెందిన ఎకరా 36 సెంట్లు భూమిని తన కుమారుడుకి గిఫ్ట్ డిడిగా రిజిస్ట్రేషన్ చేయడానికి రూ. 50 వేలు లంచం డిమాండ్

- తరువాయి 2లో..

## సెప్టెంబర్ నెల ఎన్టీఆర్ భరోసా పింఛనలు పంపిణీ కింద జిల్లాలో

## 2,72,497 మందికి

## రూ.117.66కోట్లు పంపిణీ

-కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్





**పెదపూడి,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సామాజిక భద్రతే ధ్యేయంగా ఎన్టీఆర్ భరోసా కింద అందిస్తున్న సహకారాన్ని సద్వినిచేసుకోవాలని కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్ పేర్కొన్నారు. సోమవారం పెదపూడిమండలంరామేశ్వరం గ్రామంలో పేదలకు సేవకార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి. వీరపాండియన్.. జెడ్పీ సీఈవో లక్ష్మణరావు,డీఆర్డీఏ పీడీ జీ.శ్రీనివాస రావు ఇతర అధికారులతో కలిసి పంపిణీ చేశారు. తొలుత వెలగపాటి రామలక్ష్మికి వితంతు పింఛను, శికోటి రాజేష్ కు విభిన్న ప్రతిభావంతుల పింఛను, కొల్లా బత్తుల కుమారికు వితంతు ఫించను, కొల్లా బత్తుల మణి బాబుకు విభిన్న ప్రతిభావంతుల పింఛను కింద ఆర్ధికసహాయాన్ని ప్రత్యేకఅధికారి వీరపాండియన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రతినెల మొదటి రోజున ప్రభుత్వ ఉద్యోగులు ఇంటి వద్దనే పింఛన్ సొమ్ము అందిస్తున్నారా,

- తరువాయి 2లో..

## స్త్రీ శక్తి పథకం మహిళా సాధికారతకు ప్రతీక

- స్త్రీ శక్తి విజయోత్సవ సభలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
- కూటమి ప్రభుత్వంలో మహిళలకే పెద్దపీట
- ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృష్ణార్జునుల వంటివారు
- ముఖ్యమంత్రి మహిళలకు ఇచ్చిన వరం స్త్రీ శక్తి పథకం - సభకు పోటెత్తిన మహిళలు







**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** స్త్రీ శక్తి పథకం మహిళా సాధికారతకు ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే బండారుసత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెంలో సోమవారం జరిగిన స్త్రీ శక్తి విజయోత్సవ సభలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు తొలిసారిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికీ30 సంవత్సరాలు గడవడంతో కేక్‌కట్ చేసి వేడుకలు జరిపారు. అనంతరం ఆయన సభలో మాట్లాడుతూ ముల్లోకాలలో తొలి పూజలు అందుకునే ఆది దేవుడు గణపతిని సృష్టించింది పార్వతీమాతేనని మహిళలంటేనే శక్తికి ప్రతీకలని కొనియాడారు.

- తరువాయి 2లో..

## పిఠాపురం పిజిఆర్ఎస్‌కు 48 అర్జీలు

-పాడా పీడి ఏ.చైత్ర వర్షిణి



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం పిజిఆర్ఎస్‌కు 48 అర్జీలు వచ్చినట్లు పాడా పీడి ఏ. చైత్ర వర్షిణి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. పిఠాపురం పట్టణంలోని స్థానికపాడా కార్యాలయంలో సోమవారంనిర్వహించిన పీజీఆర్ ఎస్ కార్యక్రమంలో పాడా పీడీ ఎచైత్ర వర్షిణి పాల్గొని ప్రజలు నుంచి వివిధ అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగాఆమెమాట్లాడుతూ పీజీఆర్ ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 48 అర్జీలు అందాయన్నారు. ఇందులో రెవెన్యూ 18, మున్సిపాలిటీ 12,పిఆర్7, ఇతరములు 11 వచ్చాయని పేర్కొన్నారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషిచేయాలని

- తరువాయి 2లో..

## రేషన్ సరుకుల పంపిణీలో

# అక్రమాలకు చెక్

- స్మార్ట్ గవర్నమెంట్...స్మార్ట్ ఆలోచన
- శాసనసభ్యులు వనమాడి కొండబాబు





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెడుతూ రేషన్ వ్యవస్థను ప్రక్షాళన చేసేలాలబ్ధిదారులకుస్మార్ట్ రైస్‌కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. జగన్నాథపురం రజకల కమ్యూనిటీ హాల్‌నందు సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రైస్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ ఇదితమ కూటమి ప్రభుత్వానికి వచ్చిన స్మార్ట్ ఆలోచన అని, గతంలో మాదిరిగా పెద్ద పుస్తకాల వలే కాకుండా ఏటిఎం,ఆధార్ కార్డుల తరహాలో రాజముద్రతోపాటు లబ్ధిదారుడు చిత్రం ఉండే విధంగా స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతోందని, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈస్మార్ట్‌రైస్ కార్డులను

- తరువాయి 2లో..

# స్త్రీ శక్తి పథకం మహిళా సాధికారతకు ప్రతీక

మొదటిపేజి తరువాయి

ఒక కుటుంబం ఉన్నత స్థితికి చేరింది అంటే ఆ కుటుంబాన్ని తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్ర పోషించేది మహిళలేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణిగా, ఐటీ మంత్రి నారా లోకేష్ మాతృమూర్తిగా నారా భువనేశ్వరమ్మ కృషితో హెరిటేజ్ సంస్థ దేశంలోనే ఉన్నత స్థాయికి వెళ్ళిందని అన్నారు. నారా లోకేష్ స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో చదువుకున్నా, మహిళలను ఎంతగానో గౌరవిస్తున్నారన్న దానికి కారణం భువనేశ్వరమ్మ పెంపకమేనని కొనియాడారు. మహిళా శక్తి-ఉచిత బస్సు ప్రయాణం అనేది మహిళలకు ఆర్థిక,సామాజిక పురోగతి కల్పించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఉన్న సోదరీమణులకు ఇచ్చిన వరంగా పేర్కొన్నారు.కనీ వినీ ఎరుగని రీతిలో స్త్రీ శక్తి పథకం సూపర్ సక్సెస్ అయిందని వ్యాఖ్యానించారు.ఈ పథకం అమలుకు ముందు ఎంతో మంది ఎన్నో రకాలుగా విమర్శించారని, మన నియోజకవర్గంలోని మాజీ ఎమ్మెల్యే బస్సు ఎక్కి ఉచిత బస్సు తుస్సు అని సర్కస్ ఫీట్లు చేశారని గుర్తు చేశారు. మరికొంత మంది జిల్లాకే ఉచిత బస్సు ప్రయాణం పరిమితం చేస్తారని ప్రచారం చేశారని అయితే వారందరి నోర్లు మూయించేలా, మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు నా సోదరీమణులు రాష్ట్రం అంతా ఉచితంగా తిరగాలని ఈ స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేశారన్నారు. వాడపల్లి దేవస్థానానికి వెళ్ళే బస్సులకు కూడా మహిళలలకు ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. కృష్ణార్జునుల్లా చంద్రబాబు,పవన్ కళ్యాణ్ కలసి ఏ పథకాన్ని అమలు చేసినా అది చరిత్రలో నిలిచిపోతుందన్నారు. స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేసిన తొలి వారంలోనే 2.21 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణం చేశారంటే ఈ పథకం ఎంత సూపర్ హిట్ అయ్యిందో అర్థమవుతుందన్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు తొలి వారం రోజుల్లోనే 41.22 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వంలా ఏదో బటన్ నొక్కేసి పేరుకు మాత్రమే సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని, ప్రతీ పథకాన్ని నిశితంగా పరిశీలించి ఏ విధంగా అమలు చేయాలో ప్రజలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడాలో కసరత్తు చేసి ప్రజా ఆమోదం పొందేలా పథకాల రూపకల్పన చేసి మరీ కూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఉచిత గ్యాస్ సిలిండర్లు,తల్లికి వందనం, స్త్రీ శక్తి, ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ ఇలా అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఒక్క కొత్తపేట నియోజకవర్గంలోనే దీపం 2 పథకం కింద 59,638 మంది మహిళలకు రూ.5,10,33,000ల లబ్ధి చేకూరిందని, డ్వాక్రా లోన్లకు 10 లక్షల వరకూ వడ్డీ రాయితీ కింద 17,035మంది మహిళలకు రూ.202కోట్లు, 132 మంది ఎస్సీ మహిళలకు ఉన్నతి పథకం కింద రూ.1.07కోట్లు, బీసీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ కింద 489మంది లబ్ధిదారులకు గానూ రూ.34.46లక్షలు, తల్లికి వందనం కింద 34619 మందికి గానూ రూ.47.18కోట్లు, విడో పెన్షన్లు కింద 10362 మందికి రూ 4.19కోట్లు, ఒంటరి మహిళా పించన్ల కింద రూ.38.16లక్షలు, అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా మహిళా రైతులకు రూ.11.33కోట్లు, మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధికి 106 మంది లబ్ధిదారులకు రూ.1.96కోట్లు అందాయని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాల అమలులో మహిళలకే పెద్ద పీట వేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన 22 మంది మహిళలకు సత్కారం నిర్వహించారు. సభా ప్రాంగణం మహిళలతో కిక్కిరిసిపోవడంతో వేలాదిమంది మహిళలు ప్రాంగణానికి బయటే ఉండి పోవాల్సి రావడంతో అక్కడికి ఎమ్మెల్యే బండారు చేరుకుని వారందరినీ పలకరించారు. స్త్రీ శక్తి విజయోత్సవ సభకు వెల్లువెత్తిన మహిళా లోకమే కూటమి ప్రభుత్వంపై మహిళలకు ఉన్న ఆదరాభిమానాలకు నిదర్శనమని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో రెడ్డి అనంతకుమారి, ఆకుల రామకృష్ణ, కె.వి.సత్యనారాయణ రెడ్డి, కొత్తపల్లి వెంకటలక్ష్మి దుర్గారావు, దండంగి మమతా, యాళ్లమెల్లి చంద్రకుమారి మరియు నియోజకవర్గ తెలుగు మహిళా సభ్యులు, జనసేన వీరమహిళలు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కిట్స్‌లో యాంటి ర్యాగింగ్‌పై అవగాహన

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, దివిలి కిట్స్ కాలేజి నందు సోమవారం యాంటి ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఎస్సై వి.మౌనిక ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిఐ విజయ్‌శంకర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని, తోటి విద్యార్థుల పట్ల సద్భావంతో మెలుగుతూ విద్యాభివృద్ధితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సిఐ విజయ్‌శంకర్ తెలిపారు. అలాగే ర్యాగింగ్ చెడు వ్యవసనాలు అలవాటు చేసుకోకూడదని దాని వలన అనర్ధాలు కలుగునని, డ్రగ్స్ వంటి మత్తుపదార్ధాల జోలికి వెళ్ళ వద్దని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పెన్షన్లు అందిస్తాం, ఏఒక్కరికి అన్యాయం జరగదు

- ప్రతిపక్షాలు తప్పుడు కథనాలతో ప్రభుత్వం పై బురద జల్లుతున్నాయి
- కూటమి ప్రభుత్వం ఖండన



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** అర్హులైన వారందరికీ పెన్షన్లు అందిస్తామని, కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరికి అన్యాయం జరగదని, రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారులు మహమ్మద్ షరీఫ్ పేర్కొన్నారు. సోమవారం కొంతమూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి పెన్షన్ అందించే కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల పాల్గొని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల వద్ద నుండి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇష్టారాజ్యంగా దివ్యాంగుల నకిలీ సర్టిఫికెట్లు పుట్టించి, అనర్హులు చాలామంది పెన్షన్ పొందుతున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా వారందరిని రీ వెరిఫికేషన్ చేసి అనర్హులను తొలగించి, మరి కొంతమంది అర్హులకు ఇవ్వడానికి ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. ఆన్లైన్లో జరిగిన చిన్న చిన్న సాంకేతిక కారణాల వల్ల కొంతమంది అర్హులకు కూడా నోటీసులు రావడం జరిగిందని, ఈ విషయం ప్రభుత్వానికి తెలియడంతో దీనిపై ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వారు స్పందించి, నోటీసులు అందిన వారికి కూడా తక్షణమే పెన్షన్ అందించాలని ఆదేశాలు జారీ చేశారని వివరించారు. ప్రతిపక్షాలు తప్పుడు కథనాలతో ప్రభుత్వంపై బురద జల్లుతూ, బోగస్ ప్రచారాలు చేస్తున్నారని ప్రజలు వారిని నమ్మే పరిస్థితిలో లేరని ఎద్దేవా చేశారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 4 వేల రూపాయల నుండి 15 వేల రూపాయల వరకు 24 రకాల పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పిన్నమ్మరెడ్డి ఈశ్వరుడు, రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ సుభాన్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, సొసైటీ చైర్మన్ అడ్డాల శ్రీను, డైరెక్టర్ యమన నారాయణ గౌడ్, ఉండవెల్లి బంగార్రాజు, తాడేపల్లి నాగరాజు, షేక్ ఖాసిం, ఉమర్, పాలడుగుల శ్రీనివాస్, గోక శ్రీను, దండమూడి శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి బతుకులకు ఆసరా.. ఎన్టీఆర్ భరోసా

మొదటిపేజి తరువాయి

2.5 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ధి కలిగించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చామన్నారు. అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వైసిపి కూటమి ప్రభుత్వంపై విషప్రచారం చేస్తుందని అన్నారు. విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కూటమి పార్టీ శ్రేణులకు మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె.రాంబాబు, ఆయా పంచాయతీల సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## ఆలమూరు సబ్ రిజిస్టార్ కార్యాలయం ఏసీబీ దాడులు

మొదటిపేజి తరువాయి

చేస్తూ అడిగారని చివరకు బ్రతిమిలాడగా రూ.28 వేలకు గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయడానికి సబ్‌రిజిస్టర్ విమల సరోజినీ కుమారి ఒప్పుకున్నారని,ఈడబ్బులు లంచంగా ఇవ్వడం ఇష్టం లేని రైతు ఏసీబీని ఆశ్రయించి పిర్యాదు చేసాడు. ఏసీబి అధికారులు వల పన్ని పట్టుకున్నారు. అంతేగాక లెక్కల్లో లేని సబ్ రిజిస్టర్‌కార్యాలయంలో దొరికిన మరో 35వేల రూపాయలు అనధికారిక డబ్బుగా గుర్తించి సీజ్ చేయడంతో పాటు సబ్ రిజిస్టర్‌కి కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్న అతనిని కూడాఅదుపులోకి ఎసిబీ డి.ఎస్.పి కిషోర్ కుమార్ తెలిపారు.

## సెప్టెంబర్ నెల ఎన్టీఆర్ భరోసా పింఛనలు పంపిణీ కింద జిల్లాలో 2,72,497 మందికి రూ.117.66కోట్లు పంపిణీ

మొదటిపేజి తరువాయి

కుటుంబ సభ్యుల వివరాలు, ఆర్థిక, ఆరోగ్య పరిస్థితి, ప్రభుత్వం నుంచి అందుతున్న సేవలు వివరాలను పింఛనుదారులనుఅడిగి తెలుసు కున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ బృహత్తర కార్యక్రమం సెప్టెంబర్ నెల ఎన్టీఆర్ భరోసా పింఛనలు పంపిణీకి సంబంధించి జిల్లాలో 2,72,497 మందికి రూ.117.66కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పెదపూడి మండలం రామేశ్వరం గ్రామంలో 819మంది పింఛను దారులకు రూ. 34,11,000 వేలు సచివాలయం సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి పంపిణీ చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, డీఎంహెచ్ఓ డా.జె.నరసింనాయక్, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, తహసీల్దార్ పీవీ.సీతాపతిరావు, రామేశ్వరం సెక్రెటరీ ప్రసన్న ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం పిజిఆర్‌ఎస్‌కు 48 అర్జీలు

మొదటిపేజి తరువాయి

అధికారులను ఆదేశించారు. అర్జీదార్లు వారియొక్క అర్జీలనమోదు, వాటి యొక్క స్థితిదానికిసంబంధించిసమాచారం తెలుసుకోవా లంటే 1100కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో పాడా ఏపీడీ వసంత మాధవి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్

మొదటిపేజి తరువాయి

రూపొందించడం జరుగుతుందని, సదరుకార్డుపై ముద్రించిన క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే కుటుంబ సభ్యుల వివరాలు, ఈకేవైసీ స్థితి, రేషన్ సరుకుల వివరాలు, కేటాయించిన పరిమాణం, రేషన్ పొందిన స్థితి, డిపో వివరాలు తెలుస్తాయని, అంతే కాకుండా రాష్ట్రంలో ఎక్కడి వారైనా ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకునే సదుపాయం కల్పించడం జరుగుతుందని, కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కూడా త్వరలో అర్హులందరికీ కొత్త కార్డులు అందజేయడం జరుగుతుందని,గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని, వైకాపా జారీ చేసిన రేషన్ కార్డుల్లో వారు ఫొటోలు ముద్రించుకున్నారని, నేడు కూటమి ప్రభుత్వం ప్రభుత్వ రాజముద్ర, మరియు లబ్ధిదారుల ఫొటోలను మాత్రమే ముద్రించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి జితేంద్ర, సూపర్నెంటెండెంట్ కృష్ణకుమారి, MSO శ్రీనివాస్, అనిల్ కుమార్, కూటమి నాయకులు మల్లిపూడి వీరు, పసగడుగుల శేషగిరిరావు, కొక్కలగడ్డ గంగరాజు, మండపాక దుర్గాప్రసాద్, గొరుసు వెంకటదుర్గారావు, బూడిప్రకాష్, తెప్పల రామలింగేశ్వరరావు,ఇమామ్ సాహెబ్, సంఘాని సత్యం, షేక్ అన్వర్, తాడిచర్ల వెంకటేశ్వరరావు, ఆయేషా బేగం, మనోహర్ గుప్త, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి ఆర్యవైశ్య పరివార్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా పసుమర్తి వెంకటరత్నం ఎన్నిక



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ స్థానిక ఇంద్రపాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద శ్రీ వాసవి ఆర్యవైశ్య పరివార్ సంక్షేమ సంఘం ఇంద్రపాలెం కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడునిగా పసుమర్తి వెంకటరత్నం టీమ్ ఎకగ్రీంగా ఎన్నుకోబడ్డారు. ముందుగా శ్రీ వాసవి అమ్మవారి చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించి జ్యోతి ప్రజ్వలన అనంతరం శ్రీ వాసవి ఆర్యవైశ్య పరివార్ సంక్షేమ సంఘ సర్వసభ్య సమావేశపు జరిగింది.అనంతరం ఎలక్షన్ బాడీ సభ్యులు మరియు ముఖ్య అతిథిగా హాజరైన పలువురు వక్తులు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కుల దేవత, ఆశ్రిత రక్షణి, అనంత మహిమాన్విత శక్తి స్వరూపిణి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం నిర్మాణం. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవమును ఇంద్రపాలెం, చీడిగ వాస్తవ్యులు, భక్తులు మరియు దాతల సహాయ సహాకారములతో అత్యంత వైభవంగా జరిపించుట ప్రతిష్ఠాత్మక ఇంద్రపాలెం, చీడిగ వాస్తవ్యులైన ఆర్యవైశ్యుల సమక్షములో పలివెల సత్తిరాజు వైశ్య హాస్టల్ చైర్మెన్ గమిని సత్యం పర్యవేక్షణలో 2025-2027 రెండు సంవత్సరముల కాల పరిమితికి నూతన కార్యవర్గ ఎన్నుకోబడ్డారు..ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సన్మాన గ్రహీత వయోవృద్ధులు. పూజ్యులు, మహాదాత మరియు సంఘ గౌరవ అధ్యక్షులు చక్కా గోపాలకృష్ణ ఘనంగా సన్మానించారు. శ్రీ వాసవి ఆర్యవైశ్య పరివార్ సంక్షేమ సంఘం ఇంద్రపాలెం నూతన కమిటీ 2025-2027 రెండు సంవత్సరముల ప్రస్తుత కమిటీ చే ప్రతిపాదించబడిన సభ్యులును ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారూ. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చక్కాగోపాలకృష్ణ, అధ్యక్షులు పసుమర్తి వెంకటరత్నం, ఉపాధ్యక్షులు వాకచర్ల వెంకటేశ్వరరావు, మరో ఉపాధ్యక్షులు గమిని వెంకట సూర్యనారాయణ మూర్తి, సెక్రటరీ పాలూరి వెంకట నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ నూక మంగరాజు, సహాయక కోశాధికారి తుమ్మలపల్లి కిషోర్ కుమార్, గౌరవ సలహాదారులు గుడిమెట్ల బాలసుబ్రమణ్యం, మరో గౌరవ సలహాదారులు సింగంశెట్టి అచ్యుతరామయ్య, శాశ్వత కోశాధికారి యిన్నమూరి మల్లికార్జునరావు, కాపగంట కోటేశ్వరరావు, నాళం సుబ్రహ్మణ్యం, తాళ్లూరు సత్యనారాయణ, సింగంశెట్టి శ్రీనివాస్, సిగాకొల్లు సతీష్, కనుమూరు శ్రీనివాస్, కమిటీ మెంబర్లుగా మరియు ఎక్సు ఆఫీషియో మెంబర్‌గా పెరుమళ్ళ మావుళ్ళయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు. సుమారు 200 మంది ఆర్య వైశ్య కుటుంబ సభ్యులు అందరూ హాజరైనారు. హర్షద్వానాలతో నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. ఆలయ ప్రాంగణమంతా చప్పట్లతో మారు మోగింది. నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్షులు వారినీ ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులు నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులను ప్రశంసలతో ముంచేత్తారు. ఈ కార్యక్రమంలో మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీస్ కార్యా లయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమమునకు 48 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## 'శీరంగు'కు దక్కిన శిఖరం



**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజకవర్గానికి చెందిన జనసేన సీనియర్ నాయకులు శీరంగు శ్రీనివాసరావుకు రాష్ట్ర స్థాయిలో ఉన్నత పదవి లభించింది. ఇటీవల కూటమి ప్రభుత్వం చేపట్టిన నియమకాలలో, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆశీస్సులతో శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరి రాజా సోమవారం శ్రీనివాసరావును కలిసి పూల బొకేతో అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా వల్లూరి రాజా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు సరైన గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కృషి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో తమలాంటి కార్యకర్తలకు ఉన్నత పదవులు దక్కుతున్నాయని ఆయన అన్నారు.

ఈ అభినందన కార్యక్రమంలో కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామ సీనియర్ నాయకులు జల్దీ శివాజీ నాయుడు, గరగ రామ లక్ష్మణ్, గంపల సంపూర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** గణపతి నవరాత్రుల సందర్భంగా గణేష్ నిమజ్జోత్సవ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం లేకుండా నిర్వహించేందుకు గణేష్ మండప కమిటలు సహకరించాలని తాసిల్దార్ టీ.రాజేశ్వరరావు, ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్. వెంకట్ రామన్, ఎస్సై ఎస్.రాములు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని 17 గ్రామాలకు చెందిన గ్రామ కార్యదర్శులు, గ్రామ వీఆర్వోలు, మహిళా పోలీసులు, ఉత్సవ కమిటీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. గణేష్ నిమజ్జోత్సవాలను మండలంలో శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు తగు సూచనలు చేశారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు గ్రామస్థాయి అధికారులతో కలిసి యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనోత్సవం కార్యక్రమాన్ని ఏ ప్రాంతంలో నిర్వహించేది ఉత్సవ కమిటీ నిర్వాహకులు అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. గౌతమి, వశిష్ట గోదావరి నదుల్లో నీటి ప్రవాహం అధికంగా ఉన్నందున ఎటువంటి ప్రాణనష్టానికి అవకాశం లేకుండా పంట కాలువల్లో నిమజ్జనం నిర్వహించాలని, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారుల నేతృత్వంలో పహారా ఏర్పాటు చేసి తగు రక్షణ చర్యలు తీసుకోవాలని ఉత్సవ కమిటీలకు సూచించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన గణేష్ మండప కమిటీ నిర్వాహకులు, గ్రామ కార్యదర్శులు, వీఆర్వోలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో పాల్గొన్న టిడిపి శ్రేణులు



**కూనవరం, మేజర్ న్యూస్ :** సోమవారం నాడు మండలం వ్యాప్తంగా ఉన్న ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు టిడిపి శ్రేణులు నాయకులు దగ్గరుండి సిబ్బందితో పంపిణీ చేయించారు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపి బూత్ ఇన్చార్జిలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని నగదు సచివాలయం సిబ్బందితో పప్పిరి చేయించారు ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు కన్యకా పరమేశ్వరి ఎడవల్లి భాస్కరరావు చలికాని ఉమామహేశ్వరరావు మండల అధ్యక్షులు బరపాటి ప్రకాష్ రావు బూత్ ఇంచార్జ్ హెచ్ రవి కృష్ణ సోమాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న ఏ 30 - మూడు దశాబ్దాల సేవ, సంస్కరణల పయనం

**- కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలిసారి సిఎంగా బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయిన ఈ ప్రత్యేక సందర్భం ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక గర్వకారణం అని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఆయన పాలనలో రాష్ట్రానికి దిశా నిర్ధేశం జరిగి, ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి బలమైన పునాది పడిందన్నారు. ప్రజలతో ప్రత్యక్ష అనుసంధానం, సంక్షేమ పథకాల విస్తరణ, ఐటీ విప్లవానికి శ్రీకారం, విద్యా-వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు, వ్యవసాయానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రవేశపెట్టడం వంటి 30 కీలక పథకాల ద్వారా చంద్రన్న రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారన్నారు. జన్మభూమి, దీపం, డ్వాక్రా, ఆదరణ, అన్నా క్యాంటీన్, రైతులకు ఇజ్రాయిల్ టెక్నాలజీ ద్వారా ఆధునిక సాగు, నదుల అనుసంధానం, రియల్ టైం గవర్నెన్స్, అమరావతి రాజధాని' వంటి ఎన్నో చరిత్రాత్మక నిర్ణయాలు ఆయన ముందుచూపుకు నిదర్శనం అన్నారు. నేటి యువతకు, రాబోయే తరాలకు చంద్రన్న ఒక ప్రేరణాస్ఫూర్తి. ఆయన నాయకత్వం వల్లే తెలుగుదేశం పార్టీ పేదల నుంచి మేధావుల వరకు అందరి గుండెల్లో స్థానం సంపాదించుకుందన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ఎప్పుడూ ఆలోచిస్తూ, ఆచరణలో పెట్టే నాయకుడిగా చంద్రబాబు నిలిచారు. ఆయన 30 ఏళ్ల ప్రజాసేవకు, రాష్ట్ర అభివృద్ధి పయనానికి నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను అని నవీన్ తెలిపారు.


## బహిరంగ ప్రకటన

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు

A.S.No.: 59/2025

Between

యనమంద్ర మహాలక్ష్మిమరియు వగయిరాలు - అప్పీలెంట్స్

And

పిట్ల ప్రసాద్ మరియు వగయిరాలు - రెస్పాండెంట్స్

1వ రెస్పాండెంట్ : పిట్ల ప్రసాద్. తండ్రి పైడితల్లి. వయస్సు 49 సం॥లు. డ్రైవర్. డోర్ నెం.12-3-93. వెలంపేట. పిఠాపురం, కాకినాడ డిస్ట్రిక్ట్

పై నెంబరు అప్పీలు నందు 1వ రెస్పాండెంట్‌నకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిమార్లు నోటీసులు పంపించినను తీసుకొనక బుద్ధిపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. సదరు 1వ రెస్పాండెంట్ హాజరు నిమిత్తం ది.9-9-25వ తేదీన వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజున ఉదయం గం.10.30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు ద్వారా గాని హాజరై, మీ యొక్క అక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల పై అప్పీలు మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

జి.వి.కృష్ణప్రకాష్, బి.ఎ., బి.ఎల్.,
అడ్వకేట్,
1-22-14, ప్రకాష్ నిలయం, ప్రకాష్ స్ట్రీట్,
శ్రీరాంనగర్, కాకినాడ - 533 003
ఫోన్ : 2371546, సెల్ : 9848162554
అప్పీలెంట్స్ తరపున అడ్వకేట్

# ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించాలి

**– రాజ్యాంగ వ్యవస్థలు బలోపేతం కావాలి**
**– ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలంతా కృషి చేయాలి**
**– రాజ్యాంగ పరిరక్షణ వేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** భారత ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించాలని, రాజ్యాంగ వ్యవస్థలు బలోపేతం కావాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఆదివారం సాయంత్రం సుందరయ్య భవన్లో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో "భారత రాజ్యాంగం – ఎన్నికల కమిషన్ – ప్రజాస్వామ్యం" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వేదిక కన్వీనర్ అయితాబత్తుల రామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాది జవహర్ అలీ మాట్లాడుతూ దేశంలో తాజాగా జరుగుతున్న పరిణామాలు ప్రజాస్వామ్య సౌధాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్నికల కమిషన్ నియామకం విషయంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు స్థానం లేకుండా చేశారని విమర్శించారు. బీహార్‌లో ఓట్ల తొలగింపు విషయమై ఎన్నికల సంఘం వివరణ సంతృప్తికరంగా లేదన్నారు. మన దేశంలో ప్రభుత్వం పాలకులు విఫలమైనప్పుడు ప్రజలే ముందుకు వచ్చి దేశాన్ని సరైన మార్గంలో నడిపిస్తారని తెలిపారు.యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర్ వర్మ, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ మలసాని శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేష బాబ్జి, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ప్రభావతి. పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు, ఐ.ఎన్.టి.యు.సి. నాయకుడు తాళ్లూరి రాజు, రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ కాశి రామారావు, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి. ఎస్. వర్మ, రిటైర్డ్ ఎంపీడీవో రాఘవ, ఐద్వా నగర కార్యదర్శి కె.నాగజ్యోతి, ఆప్ నేత కృష్ణ మోహన్, అడ్వకేట్ రఘు, భయ్యా కుమార్ తదితరులు మాట్లాడుతూ ఎన్నికల సంఘం 18 ఏళ్ల నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే కాకుండా ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తుందన్నారు. కానీ బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఓట్ల తొలగింపు ప్రక్రియ ప్రజాస్వామ్యంలో సామాన్యులకు స్థానం లేకుండా చేస్తుందన్నారు. అంతిమంగా ఇది భారత రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందన్నారు. దేశంలో ఆర్థిక సామాజిక అంతరాలు తొలగించడానికి, నియంతృత్వానికి తావు లేకుండా రాజ్యాంగ నిర్మాతలు భారత రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. అతిపెద్ద రాజ్యాంగం, అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన మా దేశంలో తాజా పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ప్రజలంతా ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలన్నారు. సెప్టెంబర్ 15వ తేదీ అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినం సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. ఈ సమావేశానికి పలివెల వీరబాబు ఆహ్వానం పలుకగా మలకా వెంకటరమణ వందన సమర్పణ. ఈ సమావేశంలో మేడిశెట్టి వెంకటరమణ, జి.ప్రసాద్, పాకా చంద్రరావు, పిల్లి రామారావు, వాలిశెట్టి శ్రీను, లక్ష్మీపతి, ఎం.కృష్ణారావు, కొండలరావు, పండూరి జయకృష్ణ, దుంపల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మన్యం కవి నూనె రమేష్‌కు తెలుగు తేజం పురస్కారం

**చింతూరు, మేజర్ న్యూస్ :** శ్రీశ్రీ కళావేదిక నిరంతర సాహితీ, సాంస్కృతిక క్రతువులో భాగంగా తెలుగు భాషా, తెలుగు సాహిత్యం, తెలుగు కళలు, తెలుగు సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా సాహిత్య ప్రభంజనం సృష్టిస్తూ వందలాది సాహితీ కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నేపధ్యంలో.శ్రీశ్రీ కళావేదిక ఆగస్టు 31-2025 ఆదివారం, కొత్త రఘురామయ్య కాలేజీ ఆడిటోరియం– నరసరావుపేట– పల్నాడు జిల్లాలో వ్యవహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.దేశంలోని నలు మూలాలనుండి తెలుగు కవులు హాజరయ్యారు. హజరైన కవులలో తెలుగు భాష తెలుగు సాహిత్య పరిరక్షణకు పాటుపడుతున్న కొందరిని తెలుగు తేజం పురస్కారంతో సత్కరించారు. ఈ క్రమంలో చింతూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మన్యం కవి నూనే రమేష్ చేస్తున్న సాహితీ సేవకుగాను స్తానిక శాసనసభ్యులు చెదలవాడ అజయ్ బాబు మరియు రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ చైర్మెన్ గొనుగుంట్ల కోటేశ్వరరావు శ్రీశ్రీ కళావేదికా అంతర్జాతీయ చైర్మెన్ కత్తిమండ ప్రతాప్ తెలుగు తేజం పురస్కారం ప్రదానం చేశారు. తెలుగు తేజం పురస్కారం



నూనె రమేష్ తీసుకోవడం పట్ల తోటి ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. పురస్కారం దక్కటం పట్ల నూనె రమేష్ తల్లిదండ్రులు నూనె అజరయ్యా, శాంతి ఆనందం వ్యక్తం చేశారు. మండల నాయకులు నూనె రమేష్‌ను అభినందించి ఇలాంటి పురస్కారాలు మరెన్నో తీసుకోవాలని అభినందించారు.ఈ కార్యక్రమంలో జి.ఈశ్వరి, భూషణం, టి.పార్థ సారధి, గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు - మేకా లక్ష్మణమూర్తి




**కాకినాడ, మేజర్ న్యూస్ :** దేశ రాజకీయాల్లో నారా చంద్రబాబు నాయుడు పోషించిన పాత్ర దేశ చరిత్రలో ఒక ముఖ్య అధ్యాయమని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయ ఇన్‌చార్జి మేకా లక్ష్మణమూర్తి పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సెప్టెంబర్ 1, 1995న చంద్రబాబు నాయుడు తొలిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటితో 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కాకినాడ రూరల్ మండలం వలసపాకల గ్రామంలోని ఆశ్రయ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. వాకలపూడి మాజీ సర్పంచ్ గింజాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆదేశాల మేరకు కార్యాలయం ఇన్‌చార్జి మేకా లక్ష్మణమూర్తి నేతృత్వంలో కార్యాలయ సిబ్బంది ఆశ్రయ వృద్ధుల ఆశ్రమం కు గ్యాస్ స్టౌవ్‌ను అందజేశారు.ఈ సందర్భంగా మేకా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్రానికే కాక, నవ్యాంధ్ర ప్రజలకు కూడా కొత్త తరహా పాలనను పరిచయం చేశారని, జన్మభూమి, పచ్చదనం–పరిశుభ్రత, నేడు సూపర్ సిక్స్ వంటి అనేక ప్రజాప్రయోజన సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమతూకం చేసుకుంటూ పరిపాలనను ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు.

అలాగే, 75 ఏళ్ళ వయస్సులోనూ యువకుడి ఉత్సాహంతో రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న చంద్రబాబు నాయుడికి 30 ఏళ్ళ రాజకీయ ప్రయాణం పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్ఆర్‌యూసీసీ సభ్యులు అనిల్‌కుమార్, ముమ్మిడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమ్మన





**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మన సతీష్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు,అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే జర్నలిస్టులపై దాడులు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు అందజేసేందుకు చర్యలు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సుభాష్‌ను దుస్సాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# కాకినాడలో డయల్ యువర్ కమిషనర్

**– ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ ఆదేశించారు. సోమవారం ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో ఇద్దరు పౌరులు ఫోన్ ద్వారా తమ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ వంటి విభాగాలకు సంబంధించిన 12 పైగా సమస్యలు కూడిన అర్జీలను ప్రజలుకమిషనర్ భావనకు అందజేశారు.. వాటిపై సంబంధిత శాఖాధికారులను వెంటనే స్పందించాలని కమిషనర్ సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని కూడా ఆదేశించారు. "ప్రజాఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలి" అని ఆమె అధికారులకు సూచించారు.ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, ఎంహెచ్ఓ డా.పృథ్వీచరణ్, ఎస్ఈ పి.వెంకట్రావు, మేనేజర్ సీతారాం, టిపిఆర్ఓ శైలజ, అకౌంటెంట్ రామశాస్త్రి, ఉద్యానవన శాఖ ఏడి సీరిల్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్రేయపురం గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనులు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం ఆత్రేయపురం గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనులు చేస్తున్నామని కూటమి నాయకులు, వాడపల్లి ఆలయానికి కాబోయే చైర్మన్ ముదునూరి వెంకటరాజు, సొసైటీ అధ్యక్షులు ముదునూరి రాంబద్ర రాజు, సర్పంచ్ గెడ్డం సుధా రాజు లు అన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోలేని రోడ్లు, డ్రైనేజీలకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారు. దీంతో కుమ్మరిగూడెం చిన్నపేటలో డ్రైనేజీలు పూర్తిచేసి పెద్దపేటలో సిమెంట్ రోడ్డు వసంత రాజు కాలనీకి సిమెంట్ రోడ్ పనులు జరుగుతున్నాయి. అలాగే పోస్ట్ ఆఫీస్ నుండి బండారు కాలనీకి వెళ్లే ప్రధానమైన రోడ్డుకు, చిలువూరి వారి వీధికి సిమెంట్ రోడ్డు డ్రైనేజీ వేసేందుకు చర్యలు తీసుకున్నట్లు, అలాగే అల్లూరి సీతారామరాజు పార్క్‌లో వాకింగ్ చేసుకునేవారికి ఉపయోగకరంగా పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# కాలువలో పడి మరొక విద్యార్థి దుర్మరణం

**– హెచ్ఎం సహా ఐదుగురు సస్పెన్షన్**

**– విచారణకు ఆదేశించిన ఐటీడీఏ పీవో**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన విద్యార్థుల సంక్షేమాన్ని సంబంధిత అధికారులు సిబ్బంది గాలికి వదిలేసినట్లు జరిగిన సంఘటనలు బట్టి స్పష్టమవుతుంది. మారేడుమిల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఒక గిరిజన బాలిక అనుమా నాస్పదంగా మృతి చెంది రెండు రోజులు గడవక ముందే మరో విద్యార్థి మృతదేహం కాలువలో తేలడంతో గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టు నెల 30వ తేదిన రంపచోడవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థి వి.వివేకానంద రెడ్డి మృతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి వారం రోజుల్లో నివేదిక సమర్పించాలని గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.అంబేద్కర్ ను ఆదేశించడం జరిగిందని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి క్యాంపు కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి సింహాచలం మాట్లాడుతూ ఆగస్టు నెల 30వ తేదిన రంపచోడవరం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి వి.వివేకానంద రెడ్డి శనివారం సాయంకాలం నుండి కనబడటంలేదని, ఆశ్రమ పాఠశాల ఉద్యోగులు వివిధ ప్రాంతాలకు వెళ్లి వెతికినా కనబడలేదన్నారు. కాగా సెప్టెంబర్ ఒకటో తేదీ న కాలువలో గిరిజన విద్యార్థి వివేకానంద రెడ్డి శవమై కనబడడంతో ఐటిడిఏ పిఓ విచారణకు ఆదేశించారు. వారం రోజుల్లో పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ ను ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఎటువంటి సమాచారం ఆశ్రమ పాఠశాల హెచ్ ఎం, సిబ్బంది ఇవ్వలేదని ఆయన తెలిపారు. ఈ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు కాలువకు స్నానానికి వెళ్లడం జరిగిందని తెలియ వచ్చిందనన్నారు. గిరిజన విద్యార్థి కాలువలో గల్లంతే మరణించి ఉండవచ్చునని, ఈ మృతికి నిర్లక్ష్యం వహించినందుకు పాఠశాల ప్రధానో పాధ్యాయులు టి. రాజబాబు, వార్డెన్ కుంజం వెంకన్న దొర, సెకండ్ గ్రేట్ టీచర్ గరుజుల ధరణిధర్, సిఆర్‌టి లు యం.సత్యనారాయణ, లోత చంటిబాబు, సిఆర్టీ ఫిజికల్ డైరెక్టర్ కె.ప్రసాదరావు దొరను విధులు నుండి సస్పెండ్ చేస్తున్నట్టు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. విద్యార్థి మృతిపై పూర్తిస్థాయి విచారణ అనంతరం ఈ ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఏజెన్సీ పాఠశాలల్లో మరణ మృదంగం..రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థులు మరణాలు కొనసాగుతున్నాయి.అయినప్పటికీ సంబంధిత అధికారులు ఏమాత్రం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై సర్వత్ర ఆందోళన వ్యక్తం అవుతుంది.. గత నాలుగైదు మాసాలలో నలుగురు ఏజెన్సీ విద్యార్థులు మృత్యువాత పడ్డారు. ఏజెన్సీ ప్రాంతమైన అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో ఆశ్రమ పాఠశాలలో గత కొద్ది నెలల నుండి గిరిజన విద్యార్థులు మృతి చెందుతున్నారు. ఆశ్రమ పాఠశాలలో ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో మూడు నెలల క్రితం వాడపల్లిలో ఒక విద్యార్థిని ఉరివేసుకొని మృతి చెందింది. దానిపై సమగ్ర విచారణ జరపకుండా వార్డెన్ సస్పెండ్ చేసి తూతూ మంత్రంగా తిరిగి మళ్లీ పోస్టింగ్ ఇచ్చారు. తర్వాత మారేడుమిల్లి ఆశ్రమ పాఠశాలలో మరో విద్యార్థిని అనుమానస్పద మృతి సంఘటన జరిగింది. దీనిపై వార్డెన్, తదితరులను సస్పెన్షన్ చేశారు. ప్రస్తుతం రంపచోడవరం బాలుర ఎస్టీ హాస్టల్‌లో మరో విద్యార్థి మృతి చెందారు. గిరిజన ప్రాంతంలో వరుస విద్యార్థుల మరణాలకు కారకులైన వారిపై చర్యలు మాత్రం అంతంత మాత్రమే ఉంటున్నాయి. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఏం జరుగుతుందో సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. విద్యార్థుల మృతిపై సమగ్ర విచారణ జరిపి దీనికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని మరలా ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని గిరిజనులు కోరుతున్నారు.

# త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలి

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం మండలం పందిరి మామిడి జంక్షన్ నుండి వై.రామవరం మండలం చవిటిదిబ్బలు గ్రామాల మధ్యలో రోడ్డు పనులు ఫారెస్ట్ క్లియరెన్స్ లేక మధ్యలో పనులు ఆపివే యడం జరిగిందని, వెంటనే పది కిలోమీటర్ల రహదారికి ఫారెస్ట్ క్లియరెన్స్ మంజూరు చేసి రోడ్డు పనులు పూర్తి చేయాలని ఎంపీపీలు బంధం శ్రీదేవి, కె.ఆనంద్, జడ్పిటిసి సబ్బులు కె.వెంకటలక్ష్మి, సర్పంచులు చిలకల విజయశాంతి, పండమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు మంగాయమ్మ, మాజీ సర్పంచ్ చిలకల సత్యనారాయణ మొత్తం 200 మంది వచ్చి ప్రాజెక్ట్ అధికారి వారికి దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం ఐటిడిఏ సమావేశపు హాలులో వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్) కార్యక్రమాన్ని సోమవారం రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్, ఐటీడీఏ ఏపీఓ జనరల్ డి.ఎన్.వి.రమణ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈ వారం వివిధ సమస్యలపై సుమారు 64 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. రంపచోడవరం మండలంలోని భూపతిపాలెం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా బాధితులకు ఇచ్చిన భూములలో జాఫ్రా మొక్కలు వేస్తున్నామని, ఈ భూములలో జాఫ్రా మొక్కలు వెయ్యవద్దని అటవీ శాఖ సిబ్బంది అడ్డు పడుతున్నారని, తమ భూములలో జాఫ్రా మొక్కలు వేసుకునే విధంగా ముంపు బాధితులకు అనుమతి మంజూరు చేయాలని తుర్రం వెంకటేశ్వర్లు దొర మొత్తం 100 మంది బాధితులు ప్రాజెక్టు అధికారికి దరఖాస్తు సమర్పించారు. వై రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని మారుమూల గ్రామమైన కానివాడ గ్రామంలో పక్కా స్కూల్ భవనం, అక్కడ అంగన్వాడీ కేంద్రం భవనం, జిసిసి డిపోకు పక్కా భవనం ఏర్పాటు చేయాలని పల్లాల మాధవరెడ్డి, కొండ్ల బాబిరెడ్డి దరఖాస్తు సమర్పించారు. వై రామవరం మండలం వలస గ్రామంలో 40 మంది బాల బాలికలకు ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం మంజూరు చేయాలని పల్లాల లచ్చిరెడ్డి, కత్తుల సోమిరెడ్డి, పల్లాల భూమిరెడ్డి దరఖాస్తు సమర్పించారు. దేవీపట్నం మండలం డిఎన్ పాలెం



పంచాయితీ పరిధిలో గజ్జలమ్మ గుడి దగ్గర పంచాయతీకి సంబంధించిన ప్రజలు రాకపోకలు సాగిస్తున్న రోడ్లో పెద్ద బండ రాళ్లు రోడ్డు మీదకు వచ్చాయని రాకపోకలకు అంతరాయం లేకుండా రాళ్లు తొలగించాలని కోసు లచ్చి బాబు దరఖాస్తు సమర్పించారు. వై రామవరం మండలం కొమరవరం గ్రామంలో 11/6 32 సెంట్ల భూమి సమస్య పరిష్కరించాలని పల్లాల గోపిరెడ్డి దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.అంబేద్కర్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, డి ఎల్ డి ఓ కె. కోటేశ్వరరావు,పి హెచ్ ఓ దేవదానం,ఎడీఏ కె. సావిత్రి , ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ల ఇంజనీర్లు ఐ. శ్రీనివాసరావు, గాబ్రియల్, సుబ్బయ్య, తాసిల్దార్ బాలాజీ, డిప్యూటీ ఎంపీడీవో వై.రాజబాబు, సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారిని ఎం.సావిత్రి, ఉపాధి హామీ పథకం ఏపీడి బి.సత్యనారాయణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, పి.వెంకటరమణ, చైతన్య, రామచంద్ర మూర్తి,మల్లికార్జున రావు,సుబ్బయ్య, భవాని, ఏఎంఓ విజయభాస్కర్, రమేష్డిప్యూటీ తాసిల్దారులు త్రిమూర్తులు, శ్రీధర్, స్వామి, రవీంద్రబాబు, సూపర్డెంట్ బి.కిషోర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ఎం.లక్ష్మణ్, సిడిపిఓ కె.ఉమా తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో ఆనందోత్సాహాలతో ప్రజలు

**– సంక్షేమంతో కూటమి పాలనను ఆదరిస్తున్న ప్రజలు**

**– బాబు పాలనలో మరో సింగపూర్‌లా ఆంధ్ర రాష్ట్రం**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం ఎటపాక గ్రామంలో రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగు యువత నాయకులు పాటి సంపత్, ఐటిడిపి అధ్యక్షులు బాచినేని శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతినెల ఒకటో తారీఖున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నెలలో మొదటి తారీఖున ఒక్కొక్క నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలందరికీ చేరువై పెన్షన్లు పంపిణీ చేస్తున్నారని, ఇలా ఒక నాయకుడు ప్రజల్లో మమేకవటం దేశ చరిత్రలోనే మొదటిసారి అని, అలాగే ప్రతినెల ఒకటో తారీఖున వికలాంగులకు 6000, వితంతువులకు 4000 రూపాయలు, కిడ్నీ పేషెంట్లకు పదివేల రూపాయలు, పూర్తిగా మంచం మీద ఉన్న వికలాంగులకు 15 వేల రూపాయలు ఇస్తున్న మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు పాలనలో అభివృద్ధితోపాటు సంక్షేమంలో కూడా దూసుకుపోతుందని అలాగే మన ఆంధ్రాలో పెట్టుబడులు పెట్టడానికి అనేక కంపెనీలు ముందుకు వస్తున్నాయని ఇలా పెట్టుబడులు పెట్టడం వల్ల మన రాష్ట్ర మరొక సింగపూర్‌లా తయారవుతుందని తెలిపినారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగమైన పెన్షన్లు, స్త్రీ శక్తి పథకం,తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్, మెగా డీఎస్సీ టీచర్ పోస్టులు భర్తీ పథకాలు అందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకున్న ప్రభుత్వం మన ఎన్డీఏ ప్రభుత్వం అని తెలిపినారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని అన్నారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం వారు కళ్లు తెరిచి ప్రభుత్వాన్ని విమర్శించకుండా ఉంటే మంచిదని హితవు పలికినారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ పాలడుగు నవీన్, బూత్ ఇన్చార్జులు పోటు వెంకన్న బాబు, దుద్దుకూరు రాము, రాసాల నాగేంద్రబాబు, సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ సక్కుబాయి, మహిళ పోలీస్ విజయ దుర్గ, సర్వేయర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం ఎల్ఐసి బ్రాంచ్‌లో ఘనంగా 69వ ఆవిర్భావ దినోత్సవం



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రావులపాలెం ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎం.ఎన్. స్వామి ఆధ్వర్యంలో జరిగిన వారోత్సవాలను ఒక ఎల్ఐసి పాలసీదారు జి.తాతారావుతో జ్యోతి ప్రజ్వలన చేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ ఎం.ఎన్.స్వామి మాట్లాడుతూ భారతీయ జీవిత బీమా సంస్థ 1956 సెప్టెంబర్ 1న కేవలం ఐదు కోట్ల రూపాయల మూలధనంతో ప్రారంభమైందని నాటి నుండి దినదినాభివృద్ధి చెందుతూ నేడు ప్రపంచస్థాయిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించింది. పాలసీల సేకరణ, మెచ్యూరిటీ చెల్లింపులు, డెత్ క్లైములు పరిష్కారంలో ఎల్ఐసి ఎల్లప్పుడూ ముందంజలో ఉంది అని తెలిపారు. ఈ సందర్భంగా 3వ తేదీన స్కూల్ పిల్లలకు డ్రాయింగ్ మరియు క్విజ్ పోటీలు, 4వ తేదీన ఏజెంట్స్ డే సందర్భంగా ఏజెంట్స్‌కు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేయ బడుతుందని తెలిపారు. ఈ ఆవిర్భావ వారోత్సవాలు సెప్టెంబర్ 7వ తేదీ వరకు కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్లు, ఎల్ఐసి ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఆరోపణలు అర్ధరహితం

– టిడిపి సీనియర్ నాయకులు తాతారావు
– పింఛన్లు పంపిణీ చేసిన తెలుగుదేశం నాయకులు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : ఎమ్మెల్సీ అనంతబాబు, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మిలు రాజవొమ్మంగిలో బాబు సూరిటీబి మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి అర్ధ రహితమైన ఆరోపణలు చేయడం ప్రజలను తప్పు దోవ పట్టించడమేనని మండల టిడిపి సీనియర్ నాయకులు సొసైటీ, టిడిపి మాజీఅధ్యక్షులు గణజాల తాతారావు అన్నారు. సోమవారం మండలంలోని జడ్డంగి పంచాయితీ రేవటిపాలెం, చైతన్యనగర్ లో నియోజకవర్గ శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా గణజాల తాతారావ్ మాట్లాడుతూ ప్రతినెల ఒకటో తారీఖున మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నెలలో మొదటి తారీఖున ఒక్కొక్క నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలందరికీ చేరువై పెన్షన్లు పంపిణీ చేస్తున్నారని ఇలా ఒక నాయకుడు ప్రజల్లో మమేకవటం దేశ చరిత్రలోనే మొదటిసారి అని, అలాగే ప్రతినెల ఒకటో తారీఖున వికలాంగులకు 6000 వితంతువులకు 4000 రూపాయలు కిడ్నీ పేషెంట్లకు పదివేల రూపాయలు పూర్తిగా మంచం మీద ఉన్న వికలాంగులకు 15 వేల రూపాయలు ఇస్తున్న మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో అభివృద్ధి,సంక్షేమం రెండు కూడా దూసుకుపోతున్నాయని అలానే మన ఆంధ్రాలో పెట్టుబడులు పెట్టడానికి అనేక కంపెనీలు ముందుకు వస్తున్నాయని ఇలా పెట్టుబడులు పెట్టడం వల్ల మన రాష్ట్ర మరొక సింగపూర్ లా తయారవుతుందన్నారు, సూపర్ సిక్స్ పథకాల్లో భాగమైన పెన్షన్లు, స్త్రీ శక్తి పథకం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ , ఉచిత గ్యాస్ , మెగా డీఎస్సీ టీచర్ పోస్టులు భర్తీ తదితర, పథకాలు అందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకున్న ప్రభుత్వం మన ఎన్డీఏ ప్రభుత్వం అని ముక్త కంఠంతో తెలియజేశారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అన్నారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం వారు కళ్లు తెరిచి ప్రభుత్వాన్ని విమర్శించకుండా ఉంటే మంచిదని హితవు పలికారు. సీపీస్ రద్దు, 45ఏళ్ళు పింఛన్, సంపూర్ణ మద్యనిషేధం వంటి ఎన్నో ఇచ్చిన హామీలు నెరవేర్చని వైసీపీ వాళ్ళు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరమన్నారు. ప్రతి నెల ఇచ్చే పింఛన్లతో పాటు కొత్తగా మంజూరైన స్పౌస్ పింఛన్లు కూడా పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్, వాసంశెట్టి గంగాధర్, చెక్కా పండుబాబు, బారంగి అనుదీప్, ఎలిశెట్టి అప్పలరాజు, మంత్రిప్రగడ రాజారావు, కుంజం ప్రకాశం, బుడమ రాజారత్నం,కంఠపురెడ్డి వీరబాబు,ప్రధాన కార్యదర్శి తెడ్ల రాంబాబు పాల్గొన్నారు.

# ఆదిత్య యూనివర్సిటీ ఈసీఈ విభాగంలో అతిథి ఉపన్యాసం




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెంలో గల ఆదిత్య యూనివర్సిటీ నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారిచే “ ఆంటెన్నాస్ ఫ్రొం బేసిక్స్ టూ అప్లికేషన్స్ “ అనే అంశంపై గెస్ట్ లెక్చర్‌ను నిర్వహించినట్లు కళాశాల ప్రో వైస్ –ఛాన్సలర్ (ఇంజనీరింగ్ & సైన్స్) డా. ఎ. రమేష్ తెలియచేసారు. ఈ సదస్సుకు అతిధిగా డా. ఎస్. కృష్ణ వేణి, ప్రొఫెసర్ ఆఫ్ ఈసీఈ , గాయత్రి విద్య పరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ అండ్ పీజీ కోర్స్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ ఈ సి ఈ విద్యార్థులకు ఆంటెన్నాస్ ఫండమెంటల్స్ మరియు నూతన ప్రాజెక్ట్స్ ఎలా అభివృద్ధి చేయవచ్చు అని విద్యార్థులకు వివరించారు.

ప్రో. వైస్ ఛాన్సలర్ డా . ఆదిరెడ్డి రమేష్ మాట్లాడుతూ ఈ టెక్నాలజీ ద్వారా భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే అధునాతన ప్రాజెక్ట్స్ అభివృద్ధి చేయవచ్చని తెలిపారు.ఎలక్ట్రానిక్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి సిహెచ్ జానకి దేవి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఆంటెన్నాస్ ఉపయోగాలు, వాటి వల్ల వచ్చే ఉద్యోగాలు అందిపుచ్చు కోవాలని వివరించారు. డీన్ అకాడెమిక్ డా. పి. రవికుమార్, డీన్ అడ్మినిస్ట్రేషన్ డా. వై. సుబ్బారావు మరియు మరొక విభాగాధిపతి డా. ఆర్ వి వి కృష్ణ కోర్ బ్రాంచ్ యొక్క విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమం అంతయు ఎలక్ట్రానిక్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ టి. ఫణి మాల మరియు పి. మంజరి ఆధ్వర్యం నందు జరిగింది.

# ప్రజా పంపిణీ వ్యవస్థను సక్రమంగా నడిపిందుకే స్మార్ట్ రేషన్ కార్డులు

– ప్రజల సంక్షేమం కొరకే కూటమి ప్రభుత్వం
అనేక సంక్షేమ పథకాలు అమలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ప్రజల కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చే ప్రజా సంక్షేమ కోసం కృషి చేస్తున్నారని మెగా డీఎస్సీ, అన్నా క్యాంటీన్, దీపం పథకం, తల్లికి వందనం , అన్నదాత సుఖీభవ , స్త్రీ శక్తి ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన రామవరం సచివాలయం1 వద్ద స్మార్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదుగా స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో పగడ్బందీగా స్మార్ట్ రేషన్ రూపకల్పన జరిగిందన్నారు. ఇప్పుడు వరకు ఉన్న రేషన్ కార్డులో ఆ కుటుంబానికి చెందిన సభ్యులందరితో ఫోటో ఉండేదని, ఇప్పుడు ఆ స్థానంలో కుటుంబ యజమాని ఫోటో ఉంటుందని తెలియజేశారు.స్మార్ట్ కార్డులు బ్యాంక్ డెబిట్ కార్డు, ఏటీఎం తరహా ఉంటుందన్నారు. స్మార్ట్ ఈబిపాస్ మిషన్లను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తేనున్నదిని , ఇప్పుడున్న స్మార్ట్ కార్డులను ఈ యంత్రం ద్వారా స్వైప్ చేస్తే వివరాలు వస్తాయన్నారు.దీనివల్ల గతంలో యంత్రాలతో వచ్చిన సర్వర్ సమస్యలు ఉండవని తెలియజేశారు. సరుకులు తీసుకున్న వెంటనే రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి సమాచారం అందుతుందన్నారు.లబ్ధిదారుడు క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో సరుకులు తీసుకున్న సమాచారం మొత్తం తెలుసుకోవచ్చాన్నారు. సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ నెంబర్ 1967లో సంప్రదించవచ్చని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. తాజా పరిణామాలతో రేషన్ పంపిణీ వ్యవస్థ నూతన సాంకేతిక మార్పులతో అత్యంత పకడ్బందీగా అమలు జరుగుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీనుమణి బాబు, పోతుల మోహనరావు, బుర్రి సత్తిబాబు, పాండ్రంగి రాంబాబు, బసవ చిన్నబాబు, మండపాక అప్పన్న దొర, అధిక సంఖ్యలో కూటమి నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దశాబ్దాల కల నెరవేర్చిన కూటమి ప్రభుత్వం



**పెరవలి, మేజర్ న్యూస్ :** కొత్తపల్లి అగ్రహారం గ్రామంలో కొత్తపల్లి అగ్రహారం నుండి కాపవరం వెళ్ళు రహదారికి ఎన్నో దశాబ్దాల నుండి విద్యుత్ స్తంభాలు లేక ప్రజలు రైతులు చాలా ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని నిడదవోలు శాసనసభ్యులు ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కి రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు దృష్టికి గ్రామ కూటమి నాయకులు తీసుకువచ్చి ప్రజలు పడుతున్న ఇబ్బందులు వివరించడంతో వెంటనే విద్యుత్ శాఖఅధికారులతో మాట్లాడి విద్యుత్ స్తంభాలు లైన్ శాంక్షన్ చేయించారు. సెప్టెంబర్ 1 వ తేదీ సోమవారం పెరవలి సబ్ స్టేషన్ ఏఈ ఎం డేవిడ్ నిశ్చల్ నేతృత్వంలో పనులు ప్రారంభించి స్తంభాలు నిలబెట్టడం జరిగింది, ఎన్నో దశాబ్దాల కలను నెరవేర్చిన రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ కి రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు కి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆ స్తంభాలకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్ట్రీట్ లైన్లు ఏర్పాటు చేస్తానని గ్రామసర్పంచ్ బండారు వెంకటరమణ సాయిబాబా చెప్పారు.

## హార్వెస్ట్ పాఠశాలలో ఘనంగా పౌష్టికాహార దినోత్సవం



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ప్రపంచ పౌష్టికాహార దినోత్సవం సందర్భంగా పట్టణంలోని స్థానిక హార్వెస్ట్ ది కాన్సెప్ట్ పాఠశాలలో పౌష్టికాహార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెండ్లు వి.సత్యానంద రెడ్డి, పి. సత్యమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. అనిల్ రవీంద్ర మాట్లాడుతూ... సమతుల్య పోషకాహారం శరీర పెరుగుదలకు, వ్యాధుల నివారణకు మెరుగైన ఆరోగ్యం కోసం చాలా అవసరమన్నారు. సరైన పోషకాహారం” రోగ నిరోధక” వ్యవస్థను బలోపేతం చేసి వ్యాదులను నివారిస్తుందన్నారు. రోజూవారి ఆహరంలో పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాలు, పప్పులు, పాల ఉత్పత్తులు ఉండేలా చూసుకోవాలని తగినంత నీరు తీసుకోవడం మంచిదన్నారు. సైన్సు ఉపాధ్యాయులు పౌష్టికాహారం వలన కలిగే లాభాలను, జింక్ ఫుడ్స్ తినడం వలన వచ్చే అనర్థాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. వివిధ రకాల పౌష్టికాహార ఉత్పత్తులను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థులు వివిధ రకాల పండ్లు, కూరగాయలు వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గున్నారు.

## స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజప్ప



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవన్ నందు సోమవారం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ అధ్యక్షతన పెద్దాపురం నియోజకవర్గం సంబంధించి స్మార్ట్ కార్డుల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని మాట్లాడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థలో అక్రమాలకు చెక్ పెట్టేందుకే కూటమి ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఆర్డీఓ కె.శ్రీరమణి మాట్లాడుతూ రేషన్ కార్డల స్థానంలో స్మార్ట్ కార్డ్‌లు పంపిణీ చేయడం జరుగుతుందని వీటిని త్వరలో లబ్దిదారులకు స్థానిక డీలర్లు, వీఆర్వోల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. సివిల్ సప్లయి రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ తుమ్మల పద్మజ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మేలు చేసేందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాయని, దీనిని అర్హులైన ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ సూరిబాబురాజు ప్రసంగించారు. సామర్లకోట తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ డిఇ ప్రకాశరావు, కూటమి నాయకులు, వీఆర్వోలు, రేషన్‌డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలో మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది

**- లంక గ్రామాల్లోనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**- ఎస్ఈ కే.గోపినాథ్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలో గోదావరి నదికి వరద నీరు పెరుగుతుండటంతో ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్నట్లు జలవనరుల శాఖ సూపరింటెం డెంట్ ఇంజనీర్ కూరెళ్ళ గోపీనాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 30వ తేదీ రాత్రి 8.35 గంటలకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసి, సముద్రంలోకి 10,01,410 క్యూసెక్కులు విడిచిపెట్టామని, సెప్టెంబర్ 6 వరకు రోజువారీగా 12 లక్షల నుంచి 12.75 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తామని ఆయన చెప్పారు. నది తీర ప్రాంతాల్లో ప్రజలు, లంక గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, నది తీర ప్రాంతాల్లో నివసించే వారికి చరవాణి ద్వారా గంట గంటకూ వరద సమాచారం అందేలా చర్యలు తీసుకుంటుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనోత్సవాల సమయంలో ఉత్సవ కమిటీలు నదిలోకి వెళ్లకుండా ఒడ్డునుంచే నిమజ్జనం చేయాలని, పిల్లలను నది పాయల చెంతకు తీసుకెళ్లరాదని హెచ్చరించారు. లోతట్టు లంక భూముల్లో జాగ్రత్తలు తప్పనిసరి అని, బలహీన ఏటిగట్ల వద్ద ఇరిగేషన్ అనుబంధ శాఖల ద్వారా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రజలు మరపడవల్లో రేవులు దాటేటప్పుడు తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించాలని, ఆమేరకు బోటు నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నిర్ణీత సమయాల్లోనే రేవులు దాటాలని ఎస్.ఇ. గోపీనాథ్ విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ చివరి వరకు వరద సీజన్ కొనసాగే అవకాశం ఉందని, ప్రజల రక్షణ కోసం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలనా చేసి తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలియ చేశారు.

-సెప్టెంబరు 6 వరకు వరద ఉధృతి
-లంకగ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
-జలవనరుల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కూరాళ్ళ గోపీనాథ్

పది రోజుల క్రితం ఆగస్టు నెలలో రెండో ప్రమాద హెచ్చరిక వరకు వెళ్లిన గోదావరి వరద స్థాయి ఎగువ ప్రాంతంలో వర్షాలు తగ్గడం వలన గోదావరి సాధారణ స్థిఅనంతరం శాంతించింది. తాజాగా పెరగడం మొదలు పె ట్టింది. 30 రాత్రి 8.35 గంటలకు ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసి సముద్రంలోకి 10,01,410 క్యూసెక్కులు విడిచిపెట్టారు.

వరద పెరుగుతున్న నేపథ్యంలో లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వీరికి ఎప్పటికప్పుడు సమా చారం తెలిసేవిధంగా సిబ్బంది సేవలను వినియోగిస్తున్నట్లు తెలిపారు.ప్రధానంగాగణేష్ నిమజ్జనోత్స వాలు నిర్వహించే సమయంలో ఉత్సవ కమిటీలు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి, అధికారులు తెలియ చేసే సూచనలు తప్పకుండా పాటించాల్సి ఉంటుందని కోరారు. నదిలోకి వెళ్లకుండా ఒడ్డున ఉండి నిమజ్జనం చేయాలనీ, పిల్లలను నదీపాయల చెంతకు తీసుకెళ్లకూడదనీ విజ్ఞప్తి చేసారు.

ముఖ్యంగా లోతట్టు లంకభూముల్లో లోతును అంచనా వేయడం కష్ట సాధ్యం అవుతుందని తెలిపారు. అలాంటి ప్రాంతాల్లో మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. బలహీన ఏటిగట్ల వద్ద ముంద స్తుగా రక్షణ ఏర్పాట్లు చేశామని , గతంలో సెప్టెంబరులో కూడా ఉధృత వరదలు వచ్చిన సందర్భాలు ఉన్నాయన్నారు. అక్టోబరు చివరి వరకు ఈ సీజన్ కొనసాగే అవకాశం ఉందని పేర్కొన్నారు. శాఖాపరంగా విధుల్లో ఉండేవిధంగా అధికారులు, సిబ్బందికి కార్యాచరణ సిద్ధం చేసి, మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందన్నారు. మరపడవల్లో రేవులు దాటే సమయలో ప్రజలు తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించాలి, నిర్ణీత వేళల్లోనే రేవులు దాటాలన్నారు.



# అంతా పొగమయం

**- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**

**కొత్తపేట, మేజర్‌న్యూస్ :** మండలంలోని వాడపాలెం గ్రామంలో గల చెత్తను బోడిపాలెం-ముక్తేశ్వరం వెళ్లే రహదారి అనుకుని డంప్ చేస్తున్నారు.అయితే పంచాయతీ సిబ్బంది సోమవారం సాయంత్రం ఆచెత్తకు నిప్పు పెట్టడంతో వచ్చే పొగతో ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది.అంతే కాకుండా చుట్టుపక్కల వ్యవసాయలు కూడా దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు.ఇక్కడే ప్రమాదకరమైన మలుపు ఉండడంతో వెలువడే పొగలో వచ్చే వాహనాలు కూడా కనిపించడం లేదని వాపోతున్నారు.దీనిపై అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

# నవయుగ వైతాళికుడు, స్వర్ణాంధ్రప్రదేశ్ సృష్టికర్త, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**- ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి**
**30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చంద్రబాబుకి**
**శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు గర్వకారణమైన రోజు ఇది. అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి 30 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూనేటి రోజు రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయి. సరిగ్గా 30 సంవత్సరాల క్రితం, 1995 సెప్టెంబర్ 1న శ్రీనారాచంద్రబాబునాయుడు తొలిసారిగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అని అన్నారు.గత మూడున్నర దశాబ్దాలుగా నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన, రాష్ట్ర పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పారదర్శక పరిపాలన, పేదరిక నిర్మూలన వంటి రంగాలలో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఈ 30 ఏళ్ల కాలంలో చంద్రబాబు గారు చేపట్టిన 30 అతి కీలకమైన పథకాలు, సంస్కరణలు, కార్యక్రమాలు ఇవి:1. ప్రజల వద్దకే పాలన - ప్రత్యక్ష పరిపాలన2. జన్మభూమి కార్యక్రమం - ప్రజల భాగస్వామ్య పాలన3. క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం4. బాలికా విద్యా ప్రోత్సాహం - దీపం పథకం5. బిసిలకు ఆదరణ - కులవృత్తుల ప్రోత్సాహం 6. ఎస్సీల రక్షణ - పున్నయ్య కమిషన్ అమలు7. స్థానిక సంస్థల్లో బిసిలు, మహిళలకు రిజర్వేషన్లు8. మైనారిటీలకు ప్రత్యేక సంక్షేమ పథకాలు 9. తొలి సారి డ్వాక్రా మహిళా సంఘాలు10. విద్యుత్ రంగసంస్కరణలు11. తొలి ప్రైవేట్ విమానాశ్రయం 12.టెలికాం సంస్కరణలకుసూచనలు13. పిపిపి మోడల్‌తో నేషనల్ హైవేస్ - గ్రామ రోడ్లు. 14. హైటెక్ సిటీ నిర్మాణంఐటీ విప్లవం15. ఇంజనీరింగ్ కాలేజీల విస్తరణ16. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీలు17. విజన్ 2020 రూపకల్పన18. విద్యా రంగ సంస్కరణలు - 1.80 లక్షల టీచర్ల నియామకం19. టూరిజం ప్రోత్సాహం - దేవాలయాల పరిరక్షణ20. డిజిటల్ గవర్నెన్స్21. డిజిటల్ కరెన్సీ కమిటీ చైర్మన్‌గా సేవలు22. స్వచ్ఛభారత్ కమిటీకి నేతృత్వం23. అన్నా క్యాంటీన్‌లు 24. రైతులకు డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ25. రైతులకు సబ్సిడీలు, యాంత్రీకరణ, సాగునీటి ప్రాజెక్టులు

26. నదుల అనుసంధానం
27. ఎస్సీ వర్గీకరణ అమలు
28. రియల్ టైం గవర్నెన్స్
29. అమరావతి రాజధాని నిర్మాణం30. పేదరిక నిర్మూలన 4 కార్యక్రమంచంద్రబాబు గారి దూరదృష్టి, విజన్, అభివృద్ధి పట్ల నిబద్ధత రాష్ట్ర ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తూనే ఉన్నాయి. మరొక 30 సంవత్సరాలు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేయాలని అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.

## ప్రతి అర్జీని నిర్ణీత గడువులోపు పరిష్కరించాలి

**- అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అర్జీదారులు తరలివచ్చారు. వివిధ సమస్యలపై 17 వినతులు వచ్చాయి. వీటిలో ఇంజనీరింగ్‌కి సంబంధించి 7, టౌన్ ప్లానింగ్‌కి సంబంధించి4,రెవిన్యూకు సంబంధించి6 ఉన్నాయి. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ ద్వారా ప్రజల నుండి స్వీకరించే అర్జీలకు సరైన ఎండార్స్ మెంట్ ఉండాలని ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ తెలిపారు. సమర్పించిన అర్జీ పరిష్కారం కాలేదనే ఫిర్యాదు ఎక్కడా రాకూడదని.. కనుక ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతగా పరిష్కరించాలన్నారు.అలాగే అర్జీదారుని దరఖాస్తుని రిజిస్టర్‌లో తప్పకనమోదు చేయాలన్నారు. కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ,సెక్రటరీ జి.శైలజ వల్లి, ఎంహెచ్ఓ వినూత్న, ఎస్ఈ(ఇంఛార్జి)రీటా, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్,రెవిన్యూ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాసరావు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## వరదలు గ్రామాలు చుట్టుపట్టి 15 రోజులైనా ప్రభుత్వం నుండి సహాయం అందలేదని వినతి పత్రం



**కూనవరం, మేజర్‌న్యూస్ :** వరదలు వచ్చి మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో చుట్టూ నీరు చేరిన ప్రభుత్వం నుండి ఏ విధమైన సాకారం అందలేదని కూనవరం మండలం వెంకటాయపాలెం పంచాయతీ గ్రామస్తులతో కూనవరం మండల తాసిల్దార్ గారికి వినతి పత్రం అందిస్తున్న జడ్పిటిసి గుజ్జ విజయబాబు ఎంపీటీసీ మడకం పూర్ణ గార్లు వారు మాట్లాడుతూ గత 15 రోజుల నుండి గ్రామాల చుట్టూ గోదావరి వరద వచ్చి ఉంది కానీ ఇంతవరకు ఈ ప్రభుత్వం నిత్య అవసర సరుకులు ఏగ్రామానికి అందించని దాకాలు లేవు రైతు వారీగా పని లేదు వేరే గ్రామానికి వెళ్లి పని చేద్దాం అనా దారి లేదు అమాయక గిరిజనులు పరిస్థితి రెక్కాడితేనే డొక్కఆడే పేద కుటుంబాలు మరి ఇంత ఇబ్బంది పడుతూ ముంపు గ్రామాల్లో ప్రజ లు ఏ రాత్రి ఏం వరదొచ్చి ముంచేస్తుందో అని ప్రాణాలు అరిచేతులు పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ దీన పరిస్థితుల్లో ఉన్నారు ముంపు మండలాల్లోని ప్రజలును గాలికి వదిలేసి ఉండడం ఎంత వరకు కరెక్టు మాకు తెలియడం లేదు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆవుల మర్యా దాసు రాష్ట్ర ఎస్టీ సెల్ సభ్యులు గుజ్జ బాబు యూత్ ప్రెసిడెంట్ సొందే పాపారావు మండల ఉప అధ్యక్షురాలు కొమ్మని సునీత పూసం ప్రసాద్‌వార్డు నెంబర్ కుచ్చులపాటి అరుణ్ కుమార్ మరి వెంకటయ్య పాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాల కల్పనే లక్ష్యం

**- ఆలయ డిప్యూటీ కమిషనర్ చక్రధర్ రావు**
**- అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం**





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాల కల్పనే లక్ష్యంగా పనులు చేస్తున్నామని ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు అన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి దర్శనం చాలా టైం పట్టేదని, ద్వారాలు పెంచడం వల్ల సులభంగా స్వామివారి దర్శనం చేసుకుంటున్నారన్నారు. భక్తుల సౌకర్యాలు కల్పనకు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. సోమవారం తణుకుకు చెందిన లలితాంబికా ఫార్మ టెక్ సర్వీసెస్ ఓబిలిశెట్టి రవిచంద్ర బాల బాలాజీ, లీల వెంకట సత్యవాణి దంపతులు రూ.లక్ష విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు డిప్యూటీ కమిషన్ స్వామి వారి చిత్రపటం అందించారు.

# 'జీవో 84'ను సవరించి చిన్న,మధ్య తరహా దిన పత్రికలకు అక్రిడేషన్లు పెంచాలి

**- జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) డిమాండ్**
**- స్పందించిన జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా**



**కాకినాడ 01, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో 84ను సవరించి చిన్న,మధ్యతరహా పత్రికలకు అక్రిడేషన్లు పెంచాలని జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(జాప్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పాత్రికేయుల సమస్యలను గుర్తించి మెరుగైన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడానికి నియమ నిబంధనలను విడుదల చేయడం పట్ల"జాప్"హర్షం వ్యక్తం చేసింది.ఇటీవల విడుదల చేసిన ప్రెస్ అక్రిడేషన్స్ జీవోఎం. ఎస్ నెం. 84/ 2025 సవరించాలని కోరుతూ ప్రభుత్వానికి పంపే నిమిత్తం జాప్ ప్రతినిధి బృందం సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకు వినతి పత్రాన్ని అందజేశారు.

జెసి రాహుల్ మీనా స్పందిస్తూ ప్రభుత్వానికి పంపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ఎస్.ఎమ్.కృష్ణంరాజు మాట్లాడుతూ ఈ జీవో స్థానిక చిన్న,మధ్య తరహా దినపత్రికలకు నష్టం కలిగించే విధంగా ఉందని పేర్కొన్నారు.గత ప్రభుత్వం స్థానిక దినపత్రికల జర్నలిస్టులకు ప్రెస్ అక్రిడిటేషన్లు తగ్గిస్తే ఈ జీవోతో అంతకంటే తగ్గే ప్రమాదం ఉందన్నారు. జిల్లా అధ్యక్షులు ఎం.ఎన్ఎస్.కనకాద్రి మాట్లాడుతూ గతంలో 10 అక్రిడేషన్లు పొందిన నాన్ ఎంప్యానల్డ్ దినపత్రికలకు, పదివేల లోపు సర్క్యులేషన్ కలిగిన ఎంప్యానల్డ్ దినపత్రికలకు పెంచకపోగా 4కు కుదించడం దారుణమన్నారు.

ఆయా పత్రికలకు స్టేట్ హెడ్ క్వార్టర్, పబ్లికేషన్ సెంటర్, ఉమ్మడి జిల్లాలలో నియోజక వర్గాల వారీగాను,ఇతర జిల్లాల్లోనూ అక్రిడేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి (అప్పటి ప్రతిపక్ష నేత)నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తూ జర్నలిస్టులకు ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇస్తామని, గత ప్రభుత్వం ప్రెస్ అక్రిడిటేషన్లు ఘోరంగా తగ్గించి వేసిందని,తాము అధికారంలోకి వస్తే పెంచుతామని నాగ్దానం చేశారని, గత సంవత్సరం నవంబర్ 29న సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అమరావతిలో జర్నలిస్టు సంఘాల ప్రతి నిధులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఇదే విషయంపై మరొకసారి వాగ్దానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మంతెన శ్రీనివాస వర్మ, కమిటీ సభ్యులు ప్రకాష్, కుమార్, ఫరీద్, బాల, వెంకట్, కెజెడబ్ల్యూ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మదర్ దేరిస్సా ఆశ్రమంలో ఘనంగా వెంకట అర్నవ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** అయన ప్రముఖ పారిశ్రామిక వేత్త, సీఆర్సీ రూపశిల్పి, విక్టరీ సంస్థల అధినేత, కళాపోషకుడు, డా. గొలుగూరి వెంకటరెడ్డి అలియాస్ విక్టరీ వెంకట రెడ్డి మనవడు కర్రి దైవిక్ సూర్య వెంకట అర్నవ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు అనాథ ఆశ్రమంలో విద్యార్థులు మధ్య ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల పరిదిలోని ఊబలంక గ్రామంలోని మదర్ దేరిస్సా ఆశ్రమంలోని అనాథ విద్యార్థుల మధ్య దైవిక్ సూర్య వెంకట అర్నవ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించాడం చాలా గొప్ప పని అని ఆ సంస్థ నిర్వాహకులు డాక్టర్ దిడ్ల కిషోర్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆశ్రమంలో ఈ విద్యార్థుల మధ్య పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం చాలా సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. అనంతరం దైవిక్ సూర్య వెంకట అర్నవ్ రెడ్డి చేతులమీదుగా విద్యార్థులకు భోజనాలు, వాటర్ బాటిల్స్, బెస్కెట్స్, స్వీట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో బోయిడి వెంకన్నబాబు (విక్టరీ బద్రి) తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదల పక్షపాతి కూటమి ప్రభుత్వం





**- ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన వాసంశెట్టి సత్యం**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నిరుపేదల పక్షాన నిలిచిన ఏకైక పార్టీ కూటమి ప్రభుత్వమని, వారి సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. సోమవారం రామచంద్రపురంలోని పలు వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గత వైసిపి పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంత ఆశాజనకంగా లేనప్పటికీ పేదల సంక్షేమం పట్ల, అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రతినెల ఒకటో తేదీ దాటకుండా, అవసరమైతే ఒకరోజు ముందుగానే అర్హులందరికీ ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో ఆర్థిక స్థితి అంధకారంలోకి వెళ్లిందని, ఆ పరిస్థితులను అధిగమించి సుపరిపాలన అందిస్తున్నామన్నారు. ఎన్నికల హామీలో భాగంగా పింఛన్లను పెంచి కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. దేశ చరిత్రలో అత్యధికంగా పింఛన్లు ఇచ్చే రాష్ట్రం ఆంధ్ర కావడం గర్వకారణమన్నారు. సుమారు 64 లక్షల మంది అర్హులకు ఏడాదికి 34 వేల కోట్లు పింఛన్లు రూపంలో పంపిణీ చేస్తున్నామన్నారు. ఇది దేశ చరిత్రలోనే ఒక రికార్డుగా లిఖించవచ్చు అన్నారు.

పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు అందించి ఆయా కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా పాటిస్తూ ప్రజా మన్ననలు పొందుతున్నామన్నారు. ప్రజా సంక్షేమం విషయంలో రాజీ పడే ధోరణి లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా సత్యం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వుండవిల్లి శివ, కడియాల రాఘవన్, కంచుమర్తి బాబురావు, గొల్లపల్లి కృష్ణ, పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కురసాల సత్యనారాయణ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన మాకిరెడ్డి భాస్కర్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** మిత్రులు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు తండ్రి కురసాల సత్యనారాయణ (83) స్వర్గస్తులైనందుకు చింతిస్తున్నామని, 93 బీసీ కులాలకు వేదిక అధ్యక్షులు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బాబు తెలిపారు. సత్యనారాయణ ఆత్మకు శాంతి కలగాలని వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు.

## నిరుపేదల పాలిట సంజీవిని ముఖ్యమంత్రి సహాయ నిధి

**- రూ.15.44 లక్షల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సుభాష్**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** నిరుపేదలకు అనారోగ్య సమయాలలో సంజీవినిగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) దోహదపడుతున్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో 20 మంది నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి రూ.15 లక్షల 44 వేల 50 రూపాయల చెక్కులను (రెండు ఎల్ఓసి లెటర్స్ ) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి అనేది రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిధనీ, నిరుపేదలకు, ప్రకృతి వైపరీత్యాల బాధితులకు, వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేస్తున్నార న్నారు. అలాగే ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన కుటుంబాలకు, పేదలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించే మంచి ఆశయంతో ఈ పథకం పనిచేస్తుందన్నారు. ఈ నిధిని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్లరేషన్ కార్డు కలిగిన వారు సద్వినియోగం చేసుకోవచ్చునన్నారు. ప్రాణాంతక వ్యాధులు, దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న పేదలు, ఎన్టీఆర్ వైద్య సేవ పరిధిలో లేని చికిత్సలు అవసరమైనవారు ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారు ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలతో ఈ ఆర్థిక సహాయం వైద్య ఖర్చులు నిమిత్తం పొందవచ్చునన్నారు.ఈ కార్య క్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**రంపచోడవరం, మేజర్న్యూస్ :** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ రాజమండ్రి వారి ఆదేశాలు మేరకు జే.ఎఫ్.సి. మెజిస్ట్రేట్ కం చైర్మన్ ఎం.మురళీ గంగాధర్రావు గత నెల 24 నుంచి జరుగుతున్న అవగాహన సదస్సులో పాల్గొన్నారు. బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా రంపచోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాలు, ఎర్లీ ప్రెగ్నెన్సీ అండ్ ఇల్ ఎఫెక్ట్స్ పై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎం మురళీ గంగాధర్ రావు మాట్లాడుతూ బాల్య వివాహాలు, చట్టాలు, బాల్యవివాహాలు చేసుకోవడం వల్ల కలిగే నష్టాలు, ఆరోగ్య సూచనలు చేశారు. బాల్య వివాహాలు నిర్మూలన కోసం అందరూ కృషి చేయాలని విద్యార్థినులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రంపచోడవరం బార్ ప్రెసిడెంట్, పేనల్ అడ్వకేట్ ఏ.ఆర్.ఆర్.భగవాన్ మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ కె ఉమా, ఏరియా హాస్పిటల్ రంపచోడవరం గైనకాలజిస్ట్ డాక్టర్ మోమీనా షాజద్ విద్యార్థినులకు బాల్య వివాహాల వలన కలిగే అనారోగ్య సమస్యలు వివరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఆర్.ఎల్.శ్రీనివాసరావు, పాఠశాల ఉద్యోగిని ఎన్.పద్మావతి, కోర్టు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.